సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విశ్వసనీయంగా నడుపబడుతున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
హంస కలం వార్త

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :70 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, శుక్రవారం 27- 03 - 2026

## ఇరాన్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరి మృతి



మధ్యప్రాచ్య యుద్ధంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ యొక్క అత్యంత శక్తివంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరి, బందర్ అబ్బాస్‌లో జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడిలో మరణించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

మధ్యప్రాచ్య యుద్ధంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ యొక్క అత్యంత శక్తివంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికాదళ కమాండర్ మిగతా 2లో

## నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు.. కానీ నేనే రిజెక్ట్ చేశా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు. మిగతా 2లో

## అది ఎప్పుడూ తెరిచే ఉందిగా.. అమెరికాపై పాక్ మంత్రి సెటైర్



హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించడమే తమ లక్ష్యమని అమెరికా చేసిన ప్రకటనపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యంగ్యంగా స్పందించారు.

హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించడమే తమ లక్ష్యమని అమెరికా చేసిన ప్రకటనపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యంగ్యంగా స్పందించారు. అసలు ఆ జలసంధి మిగతా 2లో

## రేవంత్‌రెడ్డి ప్లాన్ ప్రకారం పార్టీలో చేరి సీఎం అయ్యిండు



- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాజీనామా లేఖ.. నాలుగు దశాబ్దాల ప్రయాణానికి సెలవు
- రేవంత్‌రెడ్డి ప్లాన్ ప్రకారం పార్టీలో చేరి సీఎం అయ్యిండు
- పార్టీని సొంత ఆస్తిగా భావిస్తున్నాడు
- అడ్డొస్తే తొక్కుతా అంటున్నారు.. ఎంత మందిని తొక్కుతారు..?

జగిత్యాల: కాంగ్రెస్‌లో నాలుగు దశాబ్దాలపాటు ఉన్న మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. బుధవారం జగిత్యాల జిల్లాకేంద్రంలోని బండారి గార్డెన్స్‌లో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య రాజీనామా చేశారు. ఆ లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

## ఎంఎంటీఎస్‌పై
# సీఎం రేవంత్ సమీక్ష

- బీఆర్ఎస్ చేసిన అప్పుల భారాన్ని ఇంకా మోస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
- కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులను నడపాలని ఆదేశించారు.
- ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనసమండలి హాల్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.
- ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.
- ప్రధానంగా ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉండటంతో అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.
- ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు మినీ బస్సులు!
### మెరుగైన వసతులు కావాలి..
### గత సర్కార్ తప్పిదాలను సరిచేస్తున్నాం: సీఎం రేవంత్



పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులను నడపాలని ఆదేశించారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసన మండలి హాల్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖం పై

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రధానంగా ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉండటంతో అక్కడకు రాకపోకలు సాగించేందుకు మిగతా 2లో

## రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం బీసీలను అవమానించడమే



- తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీసీ సంక్షేమంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.
- బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, అంతకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్క్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.
- ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రతి ఏటా బీసీల కోసం రూ. 20,000 కోట్లు ఖర్చు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని తలసాని మండిపడ్డారు.

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీసీ సంక్షేమంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మిగతా 2లో

## ఫార్ములా-ఈ రేస్ కేసు
# ముమ్మాటికీ లొట్టపీసు కేసే

### తప్పుడు చార్జిషీటుతో అక్రమ కేసు

- పునర్విభజన చట్టం ప్రకారం పునర్విభజన జరగాలి
- టీడీఆర్ కొనుగోలుతో రేవంత్ కుటుంబం భారీ స్కామ్
- ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌పై అసెంబ్లీలో బీఆర్ఎస్ తెస్తున్న ప్రైవేటు మెంబర్ బిల్లు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చార్జిషీటు పేరిట మళ్లీ తెరపైకి ఫార్ములా-ఈ తెచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.



ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌పై అసెంబ్లీలో బీఆర్ఎస్ తెస్తున్న ప్రైవేటు మెంబర్ బిల్లు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చార్జిషీటు మిగతా 2లో

## దృఢ సంకల్పంతో సంస్కరణలు



ఫైనాన్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

బడ్జెట్‌లో మధ్య తరగతికి, ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహకాలు

లోక్‌సభలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

2016--17 కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజల సంక్షేమంతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) కోసం మిగతా 2లో

## విపక్ష నేతగా ఉన్నప్పుడు
# ఎన్నోసార్లు అవమానించారు

### నాడు మైక్ ఇవ్వలేదు.. నేడు వాకౌట్ చేశారు!

- బీఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం
- 'పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా ఎన్నోసార్లు నన్ను అవమానించారు.
- కనీసం సభ్యులుగా గౌరవించేవారు కాదు. నాడు విపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు మైక్ ఇవ్వలేదు.



'పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా ఎన్నోసార్లు నన్ను అవమానించారు. కనీసం సభ్యులుగా గౌరవించేవారు కాదు. నాడు విపక్ష నేతగా ఉన్నప్పుడు మిగతా 2లో

## సీట్ల పెంపుతో దక్షిణాదికి నష్టమెలా?




- కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు
- అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెంపుతో దక్షిణాదికి జరిగే నష్టమేంటో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే తప్పేంటన్నారు. మిగతా 2లో

## ఎవరో ఎందుకు?
# నువ్వే పోటీ చెయ్!

- ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించకపోవడంతో దవాఖానలు మూతపడే పరిస్థితులు ఏర్పడ్డాయి
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది బీఆర్ఎస్సే, సీఎం కేసీఆరే
- నియోజకవర్గాల పునర్విభజన,మహిళా రిజర్వేషన్లతో మాకు లాభమే
- బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి చేరికపై వేచిచూడండి
- కాంగ్రెస్ కొత్తగా చేసిందేమీ లేదు.. అసెంబ్లీలో మైక్ కట్ చేయడంపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం
- రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు.
- అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సిద్దిపేటలో రేవంత్‌రెడ్డి నాపై పోటీచేయాలని ఆహ్వానిస్తున్నా: హరీశ్
### తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్ మళ్లీ సీఎం కాలేడు



రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించి నప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి మిగతా 2లో

## డబుల్ ఇళ్లలో ఉండాల్సిందే!



- పూర్తయిన ఇళ్లలో మౌలిక సదుపాయాల్లేవు..
- డబుల్ బెడ్‌రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులు.. ఆ ఇళ్లలో నివాసం ఉండాల్సిందేనని, లేదంటే ఆ ఇళ్లను మరొకరికి కేటాయిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.
- ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఉండని 12 వేల మందిని గుర్తించి నోటీసులిచ్చామని, అయితే వారిలో 6వేల మంది మాత్రమే స్పందించారని తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులు.. ఆ ఇళ్లలో నివాసం ఉండాల్సిందేనని, లేదంటే ఆ ఇళ్లను మిగతా 2లో

## ఇరాన్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరి మృతి

అలీరెజా తంగ్సిరి, బందర్ అబ్బాస్‌లో జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడిలో మరణించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. 2018 నుండి ×=+జ నావికాదళ బాధ్యతలు చేపట్టిన తంగ్సిరి, ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించడంలో అగ్రగామిగా నిలిచారు. జలసంధిని మూసివేయడం ద్వారా అంతర్జాతీయ చమురు సరఫరాను అడ్డుకుంటామన్న ఇరాన్ హెచ్చరికల వెనుక ఈయనే ప్రధాన వ్యూహకర్తగా ఉండేవారు. అమెరికా - ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇరాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) నౌకాదళ చీఫ్ అలీరెజా తంగ్సిరిని హతమార్చినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. తీవ్రప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌పై జరిపిన దాడుల్లో ఆయనతో పాటు మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు ప్రాణాలు కోల్పోయినట్టు ఇజ్రాయెల్ రక్షణ శాఖామంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వెల్లడించారు. అయితే, ఈ మృతిపై ఇరాన్ అధికారికంగా ఇంకా స్పందించలేదు. కాగా, అలీరెజా గత 2018 నుంచి ఇరాన్ నేవీ చీఫ్ పదవిలో కొనసాగుతున్నారు. హర్మూజ్ జలసంధి మూసివేతను ఆయనే పర్యవేక్షిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. మరోవైపు, పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. క్షిపణి శిథిలాలు మీదపడి అబుధాబీలో ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇజ్రాయెల్‌లోని కెఫర్ ఖాసీం ప్రాంతంలో ఐదుగురు, టెల్‌అవీవ్‌లో ఇద్దరు గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణు మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరిశ్రమలపైనా దాడులు చేశామని ఐఆర్‌జీసీ ప్రకటించింది. లెబనాన్‌లో ఓ సైనికుడు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. మరోవైపు.. ఇరాన్‌కు తాము డ్రోన్లు సరఫరా చేస్తున్నామనే కథనాలను రష్యా ఖండించింది.

## నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు.. కానీ నేనే రిజెక్ట్ చేశా

దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అయితే, ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. “ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను ‘వద్దు, ధన్యవాదాలు’ అని చెప్పేశాను” అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. అయితే, యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను ‘సైనిక విధ్వంసం’గా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. “మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారు” అని ట్రంప్ పేర్కొన్నారు.

## అది ఎప్పుడూ తెరిచే ఉందిగా.. అమెరికాపై పాక్ మంత్రి సెటైర్

ఎప్పుడూ మూతపడలేదని, అది ఇప్పటికీ తెరిచే ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధిలో రవాణా నిలిచిపోయిందని, దాన్ని పునరుద్ధరించడమే తమ సైనిక చర్య ఉద్దేశమని అమెరికా పేర్కొంది. దీనిపై స్పందించిన ఆసిఫ్.. “అసలు ఆ జలసంధి ఎప్పుడు మూతపడింది?” అని ప్రశ్నించారు. భారత్, చైనా వంటి దేశాల నౌకలను ఇరాన్ ఇప్పటికే అనుమతిస్తోందని ఆయన గుర్తుచేశారు. అంతర్జాతీయ వాణిజ్యం పేరు చెప్పి, పశ్చిమాసియాలో ఆధిపత్యం చెలాయించేందుకే అమెరికా ప్రయత్నిస్తోందని ఆసిఫ్ ఆరోపించారు. లేని సమస్యను సృష్టించి, యుద్ధానికి ఒక సాకుగా వాడుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలతో ఈ విషయంలో పాకిస్థాన్, ఇరాన్‌కు మద్దతుగా నిలుస్తున్నట్లు స్పష్టమవుతోంది. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20% హర్మూజ్ జలసంధి గుండానే జరుగుతుంది. ఒకవేళ ఈ మార్గం పూర్తిగా మూతపడితే అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం ఉంది. అయితే, తమ మిత్ర దేశాల నౌకలను ఇరాన్ అనుమతిస్తున్నందున, అమెరికా చెబుతున్నట్లుగా రవాణా పూర్తిగా స్తంభించలేదని పాకిస్థాన్ వాదిస్తోంది.

## రేవంత్‌రెడ్డి ప్లాన్ ప్రకారం పార్టీలో చేరి సీఎం అయ్యిండు

సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ తనదనే ధోరణిలో రేవంత్ మాట్లాడుతున్నారని, అడ్డొస్తే తొక్కుతా అంటున్నారని, ఎంతమందిని తొక్కుతారని ప్రశ్నించారు. ఏదో ఒకరోజు అందుకు ముగింపు తప్పదన్నారు. ఆ ముగింపు జగిత్యాల నుంచే ప్రారంభమవుతుందన్నారు. తాను ఎదగకుండా అణగదొక్కాలన్నదే రేవంత్‌రెడ్డి ఆలోచన అని, అయినప్పటికీ ఎదిరించి పోరాటం చేయడం తనకేం కొత్త కాదని తెలిపారు. కేసీఆర్, చంద్రబాబు వంటి వారితోనే పోరాటం చేశానని, ఇక నుంచి రేవంత్‌పైనే తన పోరాటమని వ్యాఖ్యానించారు. రేవంత్‌కు ఎదిరించే వారు వద్దని, రాహుల్‌గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వారిని అణగదొక్కుతున్నారని జీవన్‌రెడ్డి చెప్పారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... నేను 1984లో కాంగ్రెస్‌లో చేరిన. పార్టీతో నాకు 40 ఏళ్ల అనుబంధం ఉంది. అలాంటి అనుబంధాన్ని వదులుకోవాలని ఎవరూ కోరుకోరు. జరిగిన అవమానాలతో విధిలేని పరిస్థితుల్లో పార్టీని వీడుతున్నా. స్థానిక సంస్థల్లో ఒక సమయంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రాకపోతే ఒంటరిగా గెలిపించా. కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన వారికే మళ్లీ పార్టీలో స్థానం కల్పించారు. విధిలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని, మీ హక్కులకు భంగం కలగనివ్వబోమని కేసీ వేణుగోపాల్, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ ఇచ్చారు. అయినప్పటికీ మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకంలో జాప్యం చేశారు. దశాబ్దాలుగా అండగా నిలిచిన ఓ నాయకుడిని అతిదారుణంగా చంపితే సీఎం కనీసం మందలించలేదు. బీఆర్‌ఎస్ పాలనలో అరాచకం చేసిన పోలీసు యంత్రాంగాన్నే మళ్లీ తీసుకొచ్చారు. అసలు వేం నరేందర్‌రెడ్డి ఎవరు..? ఆయన పార్టీకి ఏం చేశారు..? చిన్నారెడ్డి వంటి సీనియర్ నాయకులకు జరిగిన అన్యాయానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకొచ్చారు. సీనియర్లను గౌరవించడం లేదు. అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు.

## రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం బీసీలను అవమానించడమే

ఆరోపిస్తూ, అంతకు ముందు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్క్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రతి ఏటా బీసీల కోసం రూ. 20,000 కోట్లు ఖర్చు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని తలసాని మండిపడ్డారు. బీసీ సబ్ ప్లాన్ కు మొదటి ఏడాది రూ. 800 కోట్లు చేస్తామన్నారు... రెండో ఏడాది రూ. 11,000 కోట్లు కేటాయించి, క్షేత్రస్థాయిలో కేవలం రూ. 3 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం బీసీలను అవమానించడమేనని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను తీసుకొచ్చి అబద్ధపు హామీలు ఇప్పించి బీసీల ఓట్లు దండుకున్నారని విమర్శించారు. బీసీ విద్యార్థుల కోసం విదేశీ విద్య, గురుకులాలు, కులవృత్తుల ప్రోత్సాహానికి కేసీఆర్ గారు చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. లింగయ్య యాదవ్ వంటి నేతలకు రాజ్యసభ అవకాశం ఇచ్చి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించామన్నారు.

## సీట్ల పెంపుతో దక్షిణాదికి నష్టమెలా?

అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెంపుతో దక్షిణాదికి జరిగే నష్టమేంటో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే తప్పేంటన్నారు. తెలంగాణలో 50శాతం సీట్లు పెంచొద్దని చెబుతున్నారా? అని ప్రశ్నించారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలంటే ద్వేషమని.. అందుకే వారి హయాంలో ఈ రిజర్వేషన్లను అమలు చేయలేదని ఆరోపించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ‘ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పాచిక తమిళనాడు, కేరళలో పారడం లేదు. అందుకే దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని కొత్త డ్రామా మొదలు పెట్టారు?’ అని ధ్వజమెత్తారు. ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలనుకుంటున్నారా.. దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కన్పించవా అని నిలదీశారు. కాగా, దక్షిణాదికి అన్యాయంపై చర్చకు సిద్ధపడాలని ఎంపీ రఘునందన్‌రావు సవాల్ చేశారు. కాంగ్రెస్‌లోలా సీల్డ్‌కవర్‌లో సీట్ల పెంపు సంఖ్య ఉండదని ఎద్దేవా చేశారు. పార్లమెంటులో అన్ని పార్టీలతో చర్చించిన తర్వాతే డీలిమిటేషన్‌పై తుది నిర్ణయం ఉంటుందన్నారు. ఉత్తరాదిలో ఎక్కువ, దక్షిణాదిలో తక్కువగా పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయని అవగాహన లేని వారు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. అన్ని రాష్ట్రాల్లోని లోక్‌సభ స్థానాల్లో 50 శాతం పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కి 80 సీట్లు ఉంటే 160 అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి ఓ టీవీ ఛానల్ మాట్లాడారు.. 80 ఉంటే 120 అవుతాయి కానీ 160 ఎలా అవుతాయో ఆయన చెప్పాలి.’ అని రఘునందన్ కోరారు.

## డబుల్ ఇళ్లలో ఉండాల్సిందే!

మరొకరికి కేటాయిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఉండని 12 వేల మందిని గుర్తించి నోటీసులిచ్చామని, అయితే వారిలో 6వేల మంది మాత్రమే స్పందించారని తెలిపారు. వారికి ఇచ్చిన రెండు నెలల గడువు పూర్తయిందని, ఆయా ఇళ్లలో నివాసం ఉండటానికి మరో రెండు నెలల గడువిస్తున్నామని చెప్పారు. ఆ తర్వాత ఇళ్లలోకి రాకపోతే కేటాయింపులు రద్దుచేసి, ఆ నివాస సముదాయాలకు 5-10 కిలోమీటర్ల లోపు నివాసం ఉండేవారికి ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో 22 మంది సభ్యులు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లపై అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడమే కాకుండా.. ఖాళీగా ఉన్న ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయిస్తామని ప్రకటించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పాత రేట్లకు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకువస్తే వారికి నిధులు ఇస్తామని, లేదంటే ఇల్లు పొందిన లబ్ధిదారులే కట్టుకునేలా నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని, దీనికి ఫోన్ చేసిన 24 గంటల్లోపు ఆ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ప్రాంతానికి కేటాయించిన లక్ష ఇళ్లలో 78,861 ఇళ్లు పూర్తయినా.. మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని మంత్రి పొంగులేటి తెలిపారు.

# ఎంఎంటీఎస్‌పై సీఎం రేవంత్ సమీక్ష

వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు, వసతులు మెరుగుపరచడానికి ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాల్గొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన నేడు(గురువారం) అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు రేవంత్. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని చెప్పారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 600 కోట్లు గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. మేం అధికారంలోకి వచ్చాక రూ.2408 కోట్లు ఆరోగ్యశ్రీకి పేమెంట్ చేశామన్నారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీనెల రూ.52 కోట్లు ఆరోగ్యశ్రీకి ఖర్చు పెడితే.. తమ ప్రభుత్వం ప్రతీనెల ఆరోగ్యశ్రీకి రూ.89 కోట్లు ఖర్చు పెడుతుందన్నారు. ఇవాళ వరకు ఆరోగ్యశ్రీకి రూ.720 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇందులో ప్రైవేటు ఆసుపత్రులకు 200 కోట్ల మించి బకాయిలు లేవు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ ముఖ్య నేతల పీఏలు ఇందులో ఉన్నారు. 2046 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చాం. పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ కుటుంబానికి జీవిత బీమా సౌకర్యం కల్పిస్తాం. మెడికల్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ అనుసంధానం చెస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తున్నాం. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవు. కోతలు పెట్టాల్సివస్తే వేరే వారికి కోతలు పెడతాం. పేదల విద్య, వైద్యం విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తి లేదు” అని రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. 1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు. అయితే, వారిని ఒప్పించి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు. హైదరాబాద్‌కు ఐఎస్బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు. మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా “బెస్ట్ ప్లస్ వన్” ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు. ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు.

# ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!

తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు .హరీశ్ రావు మాట్లాడుతూ.. ‘ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది’ అని అన్నారు. ఆరోగ్య శ్రీ బిల్లులు గ్రీన్ ఛానెల్లో విడుదల చేస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నది. కానీ,ఆ నిధులు విడుదల కావడం లేదు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 లక్షలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తామని చెప్పారు. రూ.5 లక్షలు నుండి రూ.10 లక్షలు పెంచడం వల్ల రెండున్నర సంవత్సరాలలో కేవలం 496 ద మంది మాత్రమే లబ్ధి పొందాదన్నారు. ఎందుకంటే కార్పొరేట్ హాస్పిటల్స్ మేజర్ సర్జరీలకు ఆరోగ్యశ్రీ కింద ట్రీట్మెంట్ ఇవ్వడం లేదు.. దాని మీద రివ్యూ చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఆరోగ్య శ్రీ కింద రూ.5 లక్షల నుండి రూ.15 లక్షల వరకు 607 మందికి డబ్బులు విడుదల చేశామని, కానీ మీరు 496 మందికే ఇచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తామని నోటీసులు ఇచ్చినా బిల్లులు రిలీజ్ కావడం లేదని ఆరోపించారు. చిన్న చిన్న దవాఖానలు మూతపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఆరోగ్యశ్రీ కింద పెండింగ్ బిల్స్ ఎన్ని ఉన్నాయో.. ఎప్పటిలోగా చెల్లిస్తారో సదరు శాఖకు సంబంధించిన మంత్రి సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో పోటీ చేసి గెలిచే వారికి మంత్రి పదవి ఇస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పందించారు. ‘ఎవరో ఎందుకు.. నువ్వే పోటీచెయ్.. సిద్దిపేటలో నా మీద పోటీ చేయాల్సిందిగా రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్నా’అని వ్యాఖ్యానించారు. రేవంత్ తలకిందులుగా తపస్సు చేసినా తిరిగి సీఎం కాలేడన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ సీఎం అవుతారని జోస్యం చెప్పారు. రేవంత్ పనితనం చూసి ఓటు వేసేందుకు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సిద్ధంగా లేదని దుయ్యబట్టారు. శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో హరీశ్‌రావు బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా, బీఆర్ఎస్‌లో చేరికకు సంబంధించి స్పందిస్తూ ‘వేచి చూడండి.. కొన్ని చెప్తే బాగుండవు.. చూస్తేనే బాగుంటాయి’అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ‘అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను స్వాగతిస్తాం. మహిళా రిజర్వేషన్లపై గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాదికి ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించి, ప్రగతి దిశగా పనిచేస్తూ నష్టపోతున్నాయి’అని హరీశ్‌రావు చెప్పారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లుపై స్పీకర్‌ను మరోమారు కలుస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు తాము 15 అంశాలు ప్రతిపాదించినా ఒక్కటీ పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు. ‘కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు నోటిఫై చేసి 16,978 మాత్రమే భర్తీ చేసినట్లు ఒప్పుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 36 సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి తొమ్మిదింటికి మాత్రమే అధ్యక్షులను నియమించింది. 17 బోర్డులకు కనీసం కార్యాలయాలు కూడా లేవు’అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు మరో వారం రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.

# ఫార్ములా-ఈ రేస్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే

పేరిట మళ్లీ తెరపైకి ఫార్ములా-ఈ తెచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి చేసిన తొలి సంతకానికి సంబంధించిన ఫైలు దొరకడం లేదనే విషయాన్ని బీఆర్ఎస్ బయటపెట్టడంతో సర్కారు ఇరకాటంలో పడిందన్నారు. గతంలో తాను చెప్పినట్టు ఫార్ములా-ఈ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసు అని చెప్పారు. శాసనసభ లాబీల్లోని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చాంబర్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ‘ఫార్ములా--ఈ అంశాన్ని గోరంతను కొండంతగా చూపే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోంది. ఇక్కడి నుంచి పంపిన నిధులు రూ.45 కోట్లు అయితే రూ.600 కోట్లకు పైగా ఉన్నాయని తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది. తెలంగాణ నుంచి పంపిన రూ.45 కోట్లు ఫార్ములా-ఈ బ్యాంకు ఖాతాలో భద్రంగా ఉన్నాయి. ఆ నిధులను ప్రభుత్వం ఎందుకు వెనక్కి రప్పించడం లేదు. ఈ కేసులో అనుచిత లబ్ధి జరిగిందని చెబుతున్న వారి పేరు చార్జిషీటులో లేదు’అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ‘అందాల పోటీల వల్ల తెలంగాణకు పైసా ప్రయోజనం లేకపోగా తనను లైంగికంగా వేధించారని మిస్ యూకే చేసిన ఆరోపణలతో రాష్ట్రం అంతర్జాతీయంగా అప్రతిష్టపాలైంది. ఇంత దారుణం జరిగినా ఒక్క కాంగ్రెస్ నాయకుడిపైనా కేసు నమోదు కాలేదు. సీఎం సరదా కోసం రూ.100 కోట్లతో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించి సింగరేణి సొమ్మును దుర్వినియోగం చేసినా కేసు నమోదు కాలేదు. ఫార్ములా--ఈ కేసు న్యాయస్థానాల్లో నిలబడదు. ప్రభుత్వం ఎన్ని విధాలుగా దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేసినా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌ను వదిలిపెట్టేది లేదు’అని కేటీఆర్ చెప్పారు. ‘రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూపాయి లేకున్నా ఏడీబీ అప్పు ఇస్తుందనే ఉద్దేశంతో డీపీఆర్ లేకుండానే మూసీ అభివృద్ధి ప్రణాళిక చేపడుతోంది. మూసీ ప్రాజెక్టుపై ఫైవ్ స్టార్ హోటళ్లలో కాకుండా మూసీ బాధితులతో చర్చించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు మేధా పాట్కర్ వంటి మేధావులు కూడా దీన్ని వ్యతిరేకిస్తున్నారు’అని కేటీఆర్ అన్నారు. ‘2014 నాటి రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే స్వాగతిస్తాం. జనాభా ప్రాతిపదికన కాకుండా 1971 జనాభా లెక్కల ప్రకారం ప్రస్తుతమున్న నిష్పత్తిలో పునర్విభజన జరగాలి. పార్లమెంటులో దక్షిణ భారతదేశానికి 24శాతం ప్రాతినిధ్యం ఉంది. అదే నిష్పత్తిలో దక్షిణాదికి నష్టం జరగకుండా కేంద్రం చూడాలి. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుదల ద్వారా ప్రభుత్వాలు ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుంది. అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల సంఖ్యలో భారీ వ్యత్యాసం ఉండటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా, వాటి గొంతు కోయకుండా డీలిమిటేషన్ చేస్తే స్వాగతిస్తాం’అని కేటీఆర్ పేర్కొన్నారు.

# విపక్ష నేతగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు అవమానించారు

మాట్లాడేందుకు మైక్ ఇవ్వలేదు. ఈ రోజు డిప్యూటీ సీఎంగా మాట్లాడుతుంటే వినాల్సిందిపోయి బడ్జెట్ కాగితాలను చించి చెవిలో పువ్వుల్లాగా పెట్టుకుని వెళ్లిపోవడం సంస్కారమా? సీఎం స్థానంలో రేవంత్ రెడ్డి, ఇక్కడ భట్టి విక్రమార్క, అక్కడ శ్రీధర్ బాబు కూర్చోవడం ఏమిటి? అనే చులకన భావంతో చూడొద్దు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని, ప్రజాతీర్పును గౌరవించాలి’ అని బీఆర్ఎస్ సభ్యులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై శాసనసభలో మంగళవారం రెండోరోజు నిర్వహించిన చర్చలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు భట్టి సమాధానమిచ్చారు. సభను ఇష్టారాజ్యంగా నడుపుతున్నారని, బడ్జెట్ పద్దుల పుస్తకాలను సకాలంలో ఇవ్వడం లేదని ఆరోపిస్తూ భట్టి విక్రమార్క సమాధానాన్ని బహిష్కరిస్తున్నట్టు బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు ప్రకటించి తమ పార్టీ సభ్యులతో కలిసి వాకౌట్ చేశారు. ప్రశ్నించడానికి బీఆర్ఎస్ సభ్యులకు వీలైనంత సమయమిచ్చి?చనా వాకౌట్ చేయడం సరికాదని భట్టి తప్పుబట్టారు. నాడు ఎన్ని అవమానాలకు గురిచేసినా తాము వాకౌట్ చేయలేదన్నారు. ఏటా 6 శాతం వృద్ధితో బడ్జెట్ అంచనాలను పెంచుకుంటూ పోతున్నామని, మరో రెండుమూడేళ్లలో వాస్తవిక గణాంకాలకు దగ్గరగా ప్రతిపాదనలను తీసుకొస్తామని చెప్పారు. ఎన్నికల కోసం రైతు భరోసా చెల్లించారని బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను భట్టి తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ సర్కారు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ చేయడంతో వడ్డీలపై వడ్డీలు పెరిగి రైతులు నష్టపోయారని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను గాలికి వదిలేసిందన్నారు. తాము వచ్చాక రాష్ట్ర వాటా రూ.3 వేల కోట్లను చెల్లించి రూ.10వేల కోట్ల కేంద్ర నిధులను సాధించామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, పరిపాలన వ్యవస్థను విధ్వంసం చేసి ఒదని భట్టి ఆరోపించారు. రాష్ట్ర అప్పులు, తిరిగి చెల్లింపులు 2014--15లో రూ.9,580 కోట్లు మాత్రమే ఉండగా, గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పులతో 2023--24 నాటికి రూ.25,350 కోట్లు, 2024--25 నాటికి రూ.66,545 కోట్లు, 2025--26 నాటికి రూ.93,194 కోట్లు కట్టాల్సి వచి?చందన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.1,59,165 కోట్ల అప్పులు చేసి రూ.1,85,090 కోట్ల అప్పులను తిరిగి చెల్లించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 1950--51 నుంచి 2013--14 మధ్యకాలంలో 13 మంది ప్రధానుల ఆధ్వర్యంలో రూ.56.66 లక్షల కోట్లు అప్పులు చేస్తే ప్రస్తుత ప్రధాని మోదీ గత 12 ఏళ్లలో ఏకంగా రూ.140 లక్షల కోట్లు కొత్త అప్పులు చేశారని భట్టి విక్రమార్క విమర్శించారు. రాష్ట్ర అప్పులపై బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలకు ఆయన దీటుగా బదులిచ్చారు.

# దృఢ సంకల్పంతో సంస్కరణలు

అని ప్రోత్సాహకర చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సంస్కరణలను తప్పనిసరి పరిస్థితుల వల్ల కాకుండా.. దృఢ సంకల్పంతో, పూర్తి స్పష్టతతో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సంస్కరణల విషయంలో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ఆర్థిక బిల్లు--2026పై లోక్‌సభలో జరిగిన చర్చకు మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం సమాధానమిచ్చారు. 2026--27 ఆర్థిక సంవత్సరం జీడీపీలో ద్రవ్యలోటు 4.3 శాతానికి తగ్గిపోతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2021లో ఇది 9.3 శాతంగా ఉందన్నారు. దేశంలో అప్పులు--జీడీపీ నిష్పత్తి కూడా తగ్గిపోతోందని, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలను పరిశీలిస్తే మన దగ్గరే ఈ నిష్పత్తి తక్కువగా ఉందని వివరించారు. ఐదు కీలక సూత్రాలపై ఆర్థిక బిల్లు ఆధారపడి ఉన్నట్లు స్పష్టంచేశారు. విశ్వాసం ఆధారిత పన్నుల వ్యవస్థ, ప్రజల సులభతర జీవనం, రైతుల ఎంఎస్ఎంఈలు, సహకార సంఘాల సాధికారత, దేశాన్ని గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తీర్చిదిద్దడం, నిరాటంకమైన వాణిజ్య సదుపాయాలు, కస్టమ్స్ సంస్కరణలే ఈ బిల్లు ఆధారమని వెల్లడించారు. బడ్జెట్‌లో మధ్యతరగతిని విస్మరించారంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను నిర్మలా సీతారామన్ కొట్టిపారేశారు. ఫైనాన్స్ బిల్లు--2026కు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలియజేసింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 32 సవరణలు ఆమోదం పొందాయి. సభలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. దీంతో లోక్‌సభలో బడ్జెట్‌కు సంబంధించి అనుమతుల ప్రక్రియ ముగిసింది. ఫైనాన్స్ బిల్లును శుక్రవారం రాజ్యసభలో ఆమోదించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి రిజిజు తెలిపారు. గురువారం సెలవు కాబట్టి శుక్రవారం ఫైనాన్స్ బిల్లుపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. నేను మాట్లాడింది వివేకా హత్య మీద ఆస్తులు ఆస్తులు అని పదే పదే మాట్లాడింది YCP మాత్రమే ఒకే అబద్ధాన్ని వంద సార్లు చెప్తే అది నిజం అవుతుంది అని ్జూ భ్రమ పడుతుంది కానీ నిజం ఎప్పుడు దాగదు అబద్ధాన్ని నిజం అని చెప్పాలని చూస్తే పైన దేవుడు ఉన్నాడు వివేకా హత్య ను అవినాష్ రెడ్డి తప్పుదారి పట్టించాడు గుండెపోటు కట్టుకథ అవినాష్ సృష్టి ఇదే గుండెపోటు కట్టుకథ ను సునీత మీద నెట్టాలని చూశారు ఇదే నిజాన్ని నేను ఆ రోజు ప్రెస్ మీట్ లో చెప్పాను నేను హత్య అంటే .. ్జూ ఆస్తులు అంటుంది వివేకా హత్య మీద సమాధానం చెప్పే దమ్ము ్జూ లేదు ఉదయం 7 గంటల నుంచి వివేకా గుండెపోటు అని సాక్షిలో ఎందుకు నడిపారు చెప్పలేదు నిజం ఏంటో చెప్పాల్సింది జగన్ , భారతి వీళ్ళు చెప్పలేక నా మీద అపనిందలు వేస్తున్నారు నేను , సునీత చంద్రబాబు తో చెయ్యి కలిపాం అని సృష్టించారు నా పోరాటం ఆస్తులు కాదు నా ఆరాటంలో ఆస్తుల అంశం అజెండా గా లేదు నేను రాసింది దేవుడి సాక్షిగా నిజమే అని చెప్పింది ఆస్తుల విషయంలో గోబెల్స్ ప్రచారం చేయొద్దని చెప్పింది ్జూ లో సంస్కారం ఉన్న వాళ్లకు ఎవరికైనా అర్థం అవుతుంది అయినా కూడా మాట్లాడుతున్నారు అంటే కుక్కలు మొరుగుతున్నాయి అనుకుంటా అంతే . విజయమ్మ లేఖ ను కూడా ఫేక్ అంటున్నారు లెటర్ మీద విజయమ్మ సంతకం పెట్టలేదు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు లేఖ నిజం కాకపోతే విజయమ్మ చెప్పేది కదా ? లేఖకు నాకు సంబంధం లేదు అని చెప్పేది కదా ? చెప్పలేదు అంటే లేఖ నిజమే కదా ? లేఖ అబద్ధం అయితే జగన్ సాక్షి రిపోర్టర్ ని పంపి విజయమ్మ బైట్ తీసుకొనే వాడు అలా చేయలేదు అంటే లేఖ నిజమే కదా ? లేఖ మీద జగన్ కి సమాధానం చెప్పే దమ్ములేక , కుక్కలతో మొరిగిస్తున్నాడు విశ్వసనీయత కోల్పోయాడు .

## శ్రీరామ నవమికి నాగరాజు కూరగాయలు విరాళం

తెలుగుదేశం పార్టీ యువ

నిజాంపట్నం నాగరాజు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని అల్లూరు లక్ష్మీపురం లోని రామ మందిరం శ్రీరామనవమి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని అల్లూరు గ్రామం నికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజాంపట్నం నాగరాజు కూరగాయలను ఉచితంగా విరాళంగా అందజేశారు.

## శ్రీరాముడు చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుచరణీయమని ఆలయ కమీటీ పెద్దలు తెలిపారు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** పుల్లలచెరువు పట్టణం కమ్మవారిపల్లెలోని శ్రీ పట్టాభి రామస్వామీ ఆలయం వద్ద శ్రీరామ నవమి వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే స్వామీవారికి పూజలు నైవేద్యలు సమర్పించే కార్యాక్రమాలతో పాటు పానకం ,వడపప్పు, అన్నదానం లతో కార్యాక్రమం ఘనంగా జరిగాయి , అలాగే శ్రీ సీతారాముల వారి కళ్యాణనికి పీటల మీద కూర్చున్నటువంటి దంపతులు మేడికొండ మల్లికార్జున దంపతులు, మందులపు కాశయ్య దంపతులు అలాగే స్వామివారికి పట్టు వస్త్రములు ఇచ్చినవారు మేడికొండ డాక్టర్ రామయ్య కుమారుడు రామారావు. అలాగే సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం పూజారి ములకలపల్లి మధు ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో కళ్యాణ మహోత్సవం జరిగింది. తిలకించడాని గ్రామంలోని పెద్దలు , మహిళలు ,పిల్లలు భారీగా తరలి వచ్చారు. జరిగిన స్వామీవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు , అదేవిధంగా పట్టణంలో పలు వీదులలో చలువ పందిర్లను వేసీ , పానకం వడపప్పును అందరికి అంద జేసారు. శ్రీరామనవమి వేడుకలు గ్రామ గ్రామాలలోని భక్తి శర్దలతో నిర్వహించారు.

## కాకరపాడు లో వైభవంగా సితారామల కళ్యాణ మహోత్సవం





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** కొయ్యూరు మండలంలోని శ్రీరామ నవమి సందర్భంగా పలు గ్రామాల రామాలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా జరుపుకొన్నారు. ఈ మెరకు మండలంలో శ్రీరామ నవమి వేడుకలకు ఇటు అల్లూరి అటు తూ . గో. జిల్లాకు ప్రసిద్ధి చెందిన కాకరపాడులో జలుమూరీ కుటుంబంతో మూడు తరాలుగా గత వంద సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా ఇక్కడ సీతారాముల కల్యాణం వారే జరిపించటం తెలిసిందే. దీంతో శుక్రవారం కాకరపాడులో జలుమూరీ కుటుంబ సభ్యులైన మనవలు చిటికెల కిషోర్ దంపతులచే కళ్యాణం అత్యంత ఘనంగా వేదమంత్రాలతో రామచంద్ర శర్మ చే నిర్వహించారు. అనంతరం జలుమూరి కుటుంబ సభ్యులు మరియు ఈ కార్యక్రమంలో వేద సంకల్ప సేవ ట్రస్టు వారు సహకరించగా ఇక్కడ రాముల వారి ఆలయం వద్ద వెలదిగా తరలివచ్చిన భక్తులకు విశేష అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమాన్ని జలుమూరి నాగేశ్వరావు,చంద్రశేఖర్, గణబాబు, వెంకట గిరిబాబు,గోవిందరావు, ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధాన్యంరాజు పద్మరాజు, నౌద్రూ శ్రీను, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయానికి ఉత్సవ విగ్రహాలు బహుకరణ.



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** ఆలమూరు మండలం బడుగువానిలంక కొత్తూరు రామాలయానికి ఆ గ్రామానికి చెందిన "అమ్మ ఫ్లవర్ డెకరేషన్" యజమాని దూలం లోకేష్ లావణ్య దంపతులు ఉత్సవ విగ్రహాలను అందజేశారు. రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ స్వామి వార్ల 22 కేజీల విగ్రహాలను శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం ఆ దంపతులు స్వామి వారి కళ్యాణం జరిపించి ఆలయానికి అందజేశారు. సుమారు రూ.40 వేలు విలువైన విగ్రహాలను అందజేసిన లోకేష్ దంపతులను ఆలయ కమిటీ, గ్రామస్తులు అభినందించారు.

## మానవత్వం చాటిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

క్షతగాత్రులను తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు...




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** యడ్లపాడు మండల పరిధిలోని చెంగిస్ ఖాన్ పేట - సంక్రాంతిపాడు గ్రామాల మధ్య అటుగా వెళతున్న ప్రత్తిపాటి పుల్లారావు ప్రమాదానికి గురి అయిన వ్యక్తులను గమనించి వారి దగ్గరకు వెళ్ళి వారు చంగిస్ ఖాన్ పేట గ్రామ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు అని గుర్తించి తక్షణమే హాస్పటల్ కి తన సొంత వెహికల్ ద్వారా హాస్పటల్ కి పంపించడం జరిగింది... వెనువెంటనే హాస్పటల్ డాక్టర్ తో మాట్లాడి త్వర త్వరగా వైద్యం అందించాలని మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచి డాక్టర్ కి ఆంజనేయులు పై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్యం అందించాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి నేను ఉన్నాను అని హామీ ఇచ్చి మాట్లాడిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ ఘటన లో నెల్లూరి సదాశివరావు. మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా,మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , కామినేని సాయిబాబు తదితరులు

## శ్రీరామనవమి వేడుకలకు వేద సంకల్ప సేవా ట్రస్ట్ ఆర్థిక సహాయం

వాడవాడలా స్వాములూరి కళ్యాణ మహోత్సవములు








**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** మండలంలోని శ్రీరామనవమి వేడుకలకు వేద సంకల్ప సేవా ట్రస్ట్ ఆర్థిక సాయం అందించి తోడ్పాటున ఇచ్చింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 63 పైచిలుకు రామాలయాలకు మండలానికి ఒక రామాలయానికి పదివేలు చొప్పున వేద సంకల్ప సేవా ట్రస్ట్ సహాయం అందించింది. రాములోరి కళ్యాణం పూజా సామాగ్రి ప్రసాదం వితరణ కార్యక్రమాలకు సంబంధించి ట్రస్టు సమకూర్చిన నగదుతో మూడు రామాలయాలలో నవమి కళ్యాణ వేడుకలకు సహాయం అందించారు. మండలంలోని రేవళ్లు కాకరపాడు శరభన్నపాలెం గ్రామాల్లో రామాలయ కమిటీ సభ్యులకు పెద్దలకు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో నగదును అందజేశారు. శరభన్నపాలెం రామాలయానికి బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్రా గౌరిపార్వతి, పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంగతల్లి, బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ చేతుల మీదుగా నగదు సహాయాన్ని అందజేశారు. నవమి కళ్యాణ మహోత్సవానికి సహాయం అందించిన వేద సంకల్ప సేవా ట్రస్టు ప్రతినిధులకు రేవళ్లు, కాకరపాడు, శరభన్నపాలెం గ్రామ ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీరామ తత్వం.. సమస్త మానవాళికి ఆదర్శమార్గం : ప్రత్తిపాటి

శ్రీరాముడు అంటే ధర్మం.. ధర్మమంటే శ్రీరాముడు

శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి.



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** .మానవ జీవనానికి నిలువెత్తు ఆదర్శరూపంగా నిలిచిన గొప్ప ఆదర్శ పురుషుడు శ్రీరామ చంద్రుడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన పలుచోట్ల జరిగిన నవమి వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత నాదెండ్ల మండలం సంక్రాంతిపాడులోని రామాలయంలోని శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎండుగుం పాలెంలోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామివారి వార్షిక తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్నారు. చివరిగా పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. శ్రీరాముడంటే ధర్మం.. ధర్మమంటే శ్రీరాముడనేంతలా స్వయంగా ఆ శ్రీ మహావిష్ణువే మానవరూపంలో శ్రీరామ అవతారం దాల్చి ధర్మపరిరక్షణ కావించాడన్నారు. ఒక ధర్మాన్ని పాటించేటప్పుడు మరో ధర్మం దెబ్బతినకుండా ఆనాడే అన్నివర్గాల ప్రజల్ని సమన్వయం చేసుకుంటూ రామచంద్రుడు సాగించిన సుపరిపాలన నేటికీ ఆదర్శంగా నిలవడం మనందరం గర్వించాల్సిన విషయమన్నారు. మానవుల్లో సత్యం, కరుణ, ధైర్యం, క్షమ, న్యాయం, ప్రేమ వంటి సద్గుణాలను పెంపొందించడమే రామతత్వంలోని అసలైన పరమార్థమని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గట్టినేని రమేష్, సుబ్బారావు, పోతురాజు, సాంబశివరావు, రామాంజీ , గట్టినేని సుమంత్, నాగేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి ముగింపు : ప్రత్తిపాటి

ప్రభుత్వం నుంచి రూ.19 కోట్లు

మంజూరు : ప్రత్తిపాటి

పంచాయతీ రాజ్ శాఖ నిధులతో 6 గ్రామాల

తాగునీటి సమస్య పరిష్కారం

ఏప్రిల్ లో టెండర్లు ఖరారుచేసి పనులు

ప్రారంభించనున్నట్లు చెప్పిన మాజీమంత్రి

పట్టణ శివారులోని పాత, కొత్త తాగునీటి చెరువుల్ని

పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** టీడీపీ ప్రభుత్వంలో, చంద్రబాబు నాయకత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు ఎన్నడూ తాగునీటి సమస్య ఎదుర్కోలేదని, ఎన్ని ఇబ్బందులున్నా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడంలో తామెప్పుడూ సంకోచించలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన పట్టణ శివారులోని సమ్మర్ స్టోరేజ్ వాటర్ ట్యాంకుల్లో (పాత, కొత్త తాగునీటి చెరువులు) నీటిని నింపే పనులను కూటమినాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన ప్రత్తిపాటి.. వేసవికాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదని స్పష్టంచేశారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు వచ్చినా యంత్రాంగంపై కఠిన చర్యలుంటాయని ఆయన తెలిపారు. ట్యాంకుల పరిశీలనానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిత్వంలో, టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ చిలకలూరిపేట పట్టణ వాసులకు తాగునీటి సమస్య ఎదురుకాలేదని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వం నిత్యం తాగునీరు సరఫరా చేయలేక చేతులెత్తేసిందని, కానీ ఇన్నేళ్లలో టీడీపీ హాయాంలో ఎన్నడూ అలాంటి పరిస్థితి రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు. పట్టణ ప్రజల నీటి అవసరాలు తీర్చే రెండు ప్రధాన ట్యాంకులను (చెరువుల్ని) పూర్తిగా నీటితో నింపుతున్నామని, ఒక ట్యాంకు రేపటికి, మరో ట్యాంకు వారంలో నిండుతుందన్నారు. ఈ రెండు చెరువుల్లోని నీటితో వేసవి నీటి అవసరాలు పూర్తిగా తీరతాయని ప్రత్తిపాటి తెలిపారు.

**తాగునీటి అవసరాలకు ప్రభుత్వం నుంచి రూ.19కోట్లు మంజూరు**

ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో వేగంగా స్పందిస్తున్న కూటమిప్రభుత్వం నియోజకవర్గంలోని 6 గ్రామాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ.19 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రత్తిపాటి చెప్పారు. వరుసక్రమంలో ఉన్న పసుమర్రు, గొట్టిపాడు, ఈవూరివారి పాలెం, వేలూరు, సందెపూడి, కుక్కపల్లివారి పాలెం గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే వ్యవస్థ నిర్మాణపనులకు ఈ నిధులు వినియోగించనున్నట్లు ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ పనులకు సంబంధించిన టెండర్లను వచ్చే నెలలో ఖరారు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రజల అవసరాలు గుర్తించి సకాలంలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజలకు ఆయాగ్రామ ప్రజల తరపును ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గెత్సేమనే ప్రార్థన మందిరానికి డాక్టర్ చల్లా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** డా బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం మల్లాయిదొడ్డిలో ఉన్న గెత్సేమనే ప్రార్థన మందిరం పాస్టర్ అబ్రహం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత,సేవా ప్రవర్తకులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన స్వగృహం దివంగత మునీశ్వరమ్మ నిలయం లో మందిరం పాస్టర్,విశ్వసులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో గెత్సేమనే ప్రార్థన మందిరం చేస్తున్న సేవలు అభినందనీయం అని డాక్టర్ చల్లా పేర్కొన్నారు. పాస్టర్ అబ్రహం ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు సేవా కార్యక్రమాలు కేవలం ఆధ్యాత్మిక రంగంలోనే కాకుండా, సామాజిక సేవల్లో కూడా విస్తృతంగా కొనసాగుతున్నాయి, పేద విద్యార్థులకు విద్యాసహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహకారం వంటి అనేక కార్యక్రమాలను ఆయన నిరంతరం చేపడుతున్నారు. విపత్తుల సమయంలో బాధితులకు అవసరమైన సాయం అందించడంలో కూడా ముందుంటూ, తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడమే తన లక్ష్యమని ఆయన పలుమార్లు వెల్లడించారు. చర్చ్ విశ్వాసులు మాట్లాడుతూ డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. అవసర సమయంలో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ తరహాలో ఏపీలోనూ అడ్వ కేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి

ఐ.ఏ.ఎల్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య డిమాండ్.

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** పత్తికొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ 'అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను సత్వరమే అమలు చేయాలని ఐ.ఏ.ఎ.ల్ జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య.డి మాండ్ చేశారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం న్యాయవాదుల భద్రతను దృష్టిలో ఉం చుకుని 'అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు'కు ఆ మోదం తెలపడం పట్ల భారత న్యాయ వాదుల సంఘం (ఐ.ఏ.ఎల్) తరపున ఆయన స్వాగతించారు. ఇదే సందర్భం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది న్యాయవాదు ల భద్రతను పరిరక్షించే దిశగా తక్షణమే సమగ్ర రక్షణ చట్టాన్ని అమలు చేయాల ని కోరారు. సమాజంలో సామాన్య ప్రజ లకు న్యాయం అందించేందుకు నిరంత రం కృషి చేస్తున్న న్యాయవాదులపై ఇటీవలి కాలంలో దాడులు పెరుగుతున్న పరిస్థితి తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంద ని పేర్కొన్నారు గతంలో చోటుచేసుకు న్న గట్టు వామనరావు దంపతుల హ త్య వంటి దారుణ ఘటనలు న్యాయ వాద వృత్తి భద్రతపై తీవ్రమైన సందేహా లను రేకెత్తిస్తున్నాయని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయవాదులకు చట్టపరమైన రక్షణ కల్పించడం ప్రభుత్వపు ప్రధాన బాధ్యత గా మారిందని స్పష్టంచేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 23న తీసుకున్న నిర్ణ యాన్ని ఆదర్శంగా తీసుకుని, ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర కేబినెట్ కూడా 'అడ్వకేట్ ప్రొటె క్షన్ యాక్ట్ పై స్పష్టమైన,తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యా యవాదుల విధి నిర్వహణకు ఎటువం టి ఆటంకం కలిగించినా, లేదా వారిపై భౌతిక దాడులకు పాల్పడినా, అలాంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ నాన్- బెయిలబుల్ కేసులుగా నమోదు చేసి క ఠినమైన శిక్షలు విధించేలా చట్టంలో ప టిష్టమైన నిబంధనలు ఉండాలని సూ చించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని అ న్ని కోర్టు ఆవరణల్లో న్యాయవాదులు, కక్షిదారుల భద్రతను నిర్ధారించే విధంగా సమగ్ర భద్రతా చర్యలను వెంటనే అమ లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవ లం హామీలకే పరిమితం కాకుండా, రా బోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ బిల్లు ను ప్రవేశపెట్టి చట్టరూపం దాల్చేలా తక్ష ణ చర్యలు చేపట్టాలని సూచించారు. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారు చేపట్టబోయే పోరా టాలకు ఐ.ఏ.ఎల్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించ కపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.



## యాక్సిడెంట్ జరిగి ఇబ్బంది పడుతున్న డ్రైవర్ గాజుల శ్రీనుకీ చేయూత

టాక్సీ డ్రైవర్ ఓనర్స్ అసోసియేషన్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** యర్రగొండపాలెం టాక్సీ డ్రైవర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మనలో ఒక డ్రైవర్.. లిగాజుల శ్రీనుకీ యాక్సిడెంట్ అయినందుకు కారణం వలన కొన్ని సంవత్సరాలు పాటు మంచానికి పరిమితమే అయ్యాడు కనీసం అవసరాల ఖర్చులకీ తినడానికి ఏమీ లేకపోవడానికి ఇబ్బంది పడుతూవున్నాడు అతని పరిస్థితి విషయం అన్ని తెలుసుకొని ...ముందు కొచ్చి అసోసియేషన్ తరపు నుంచి బియ్యము నిత్యా అవసరా సరుకులు కూరగాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు ఓనర్లు అందరూ చేయూత ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ శేషు గౌడ్.. వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్ ట్రెజరీ అశోక్ రెడ్డి. యూనియన్ సభ్యులు డ్రైవర్లు ఓనర్ అందరూ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి

షీల్డ్ బహుకరించిన నాతవరం గ్రామ పెద్దలు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 27- మార్చ్ -26:** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో శ్రీ రామ నవమి పండగ సందర్భంగా వివిధ గ్రామాల బాల బాలికల జిల్లాస్థాయి బాల్ బ్యాట్మెంటన్ టో ర్ల మెంట్ నిర్వహించిన నాతవరం ఎస్సై వై తార్కేశ్వరరావు ఈ టో ర్ల మెంటులో విజేతలు గా నిలిచిన వారు గోపాలపట్నం మొదటి స్థానం నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారు ద్వితీయ స్థానం నాతవరం శాంతినికేతన్ విద్యాలయం వారు ద్వితీయ స్థానం పొంది ఉన్నారు బాలురు విభాగంలో గోపాలపట్నం మొదటి స్థానం చోడవరం ద్వితీయ స్థానం కేడీపేట తృతీయ స్థానం పొంది ఉన్నారు ఈ సందర్భంగా నాతవరం ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామ పెద్దలు బాల బాలికలకు షీల్డ్ బహుకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పారుపల్లి కొండబాబు కరక అప్పలరాజు అప్పిరెడ్డి మాణిక్యం పోలిరెడ్డి చిన్నరాజు పైల పోతురాజు శెట్టి గోపి శెట్టి లో వ రెడ్డి వరహాల బాబు నేతల విజయ్ కుమార్ పిన్ని రెడ్డి జోగారావు గొర్లి లో వ జీ రెడ్డి రాజబాబు ఇట్టం శెట్టి సీతారామమూర్తి తూతి క నాగేశ్వరరావు గొర్లి లో వ శెట్టి నాయుడు బాల్ బ్యాట్మెంటన్ జాతీయ క్రీడాకారులు స్మార్ట్ ఆఫ్ ఇండియా ఇండియన్ రైల్వేస్ ప్లేయర్ పి.. రమణ బాబు గ్రామ పెద్దలు యువతీ యువకులు క్రీడాకారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు







దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**


వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ %ూ%, విటమిన్ కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి


చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!




పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ణ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %దీ1, దీ2, దీ3, దీ5, దీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. అయితే ఏ ఆహారాన్నైనా ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా అనిపించడం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్స్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

# ఈ పండు అన్ని సమస్యలకు పరిష్కారం..! తిని మస్తు లాభాలు పొందండి..!



పైనాపిల్ అనేది తీపి రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల మాట ప్రకారం ఈ పండు ఎన్నో సమస్యలకు పరిష్కారంగా మారుతుంది. రోజూ కొంతమేర తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనపడతాయి. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది. మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం తక్షణం వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ %జ% శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు. చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.